కథ:

# అతిథులు

రచన:— నెల్లుట్ల దేవానందరావు

ప్రియమైన తమ్మునికి,

ఆశీర్వచనములు.

క్షేమముగానేయున్నావని తలుస్తాను ఈఉత్తరము ముట్టినతక్షణము బయలుదేరిరాగలవు అన్నివిషయములు ముఖాముఖిగా మాట్లాడుకుందాము. దీనినే టెలిగ్రాంగా భావించగలవు. నీకోసం ఎదురుచూస్తూ,

నీ అక్క
కామాక్షి

ఉత్తరంచదువుకున్న రాజశేఖరానికి నవ్వువచ్చింది. కాని అతి బలవంతం మీద ఆపుకున్నాడు లేకపోతే మిగిలిన ప్యాసింజర్లు "ఎందుకు నవ్వుతున్నావ్" అని ప్రశ్నిస్తే జవాబిచ్చుకోలేడు అతను "అసలు అక్కయ్య ఎప్పుడూ ఇంతే తను కంగారుపడుతుంది. ఇతరులను కంగారుపడేట్లుచేస్తుంది. అసలు విషయం అంటూ అక్కడేమీ వుండదు ఏమిటో అక్కయ్యకు ఇంకా చిన్నతనం పోలేదు"-అనుకున్నాడు రాజశేఖరం కొద్దిగా చిరాకు కూడ అన్పించింది, అక్కయ్యమాట జవదాటలేడు- అందుకే వెంటనే నాలుగురోజులు లీవు వ్రాసి, ప్రిన్సిపాల్ గదిలోకి పంపి, ఇంక అక్కడుండి లాభంలేదనుకొని ఇంటిదారి పట్టాడు-

ఇంటికెళ్ళి రెండుజతలబట్టలు సూట్ కేస్ లో వేసుకొని టిఫిన్ తిని, బస్ స్టాండుకు చేరుకున్నాడు ఉస్సూర్ మంటూ బస్సులో కూర్చుని సిగరెట్ వెలిగించి చేతిలోని పత్రికను ముఖానికి అడ్డుపెట్టుకున్నాడు

రాజశేఖరం తల్లిపురిటిలోనే పోయింది దాన్తో తండ్రి సన్యాసుల్లో కలిసాడు ఏదిక్కూలేని ఒక్కగానొక్క తోబుట్టువుపంచనచేరాడు— కామాక్షమ్మకు చాలారోజులవరకు పిల్లలుబ్రతకలేదు- శేఖరం వాళ్ళఇల్లుచేరాకే వాళ్ళకు పిల్లలు మిగిలారు- దాంతో ఆభార్యాభర్తలిరువురు అతన్నెంతో అప్యాయతతో చూసేవారు- అతన్ని యం.కాం- వరకు చదివించారు- ఒక సం॥ నుండి హైదరాబాద్ లో కాలేజీ లెక్చరర్ గా ఉద్యోగంచేస్తున్నాడు-

సాయంత్రానికి ఇల్లుచేరుకోగల్గాడు శేఖరం- నిట్టూరుస్తూ ఈజీచైర్లో కూర్చున్నాడు- "ఏం మావయ్యా—ఇన్నాళ్ళకి మామీద దయకలిగిందా?" అక్కడేకూర్చునిపదోనవల చదువుతున్న పెద్ద మేనకోడలు సీత అడిగింది

అడిగినదానికి సమాధానము చెప్పకుండా "ముందు చల్లటి మంచినీళ్ళు పట్రా" అన్నాడు

మళ్ళా మొదలయ్యాయి నీఆజ్ఞలు అంటూ లేచి వెళ్ళింది సీత విసుగ్గా

తమ్ముని మాటవిని వంటఇంటిలోంచి వచ్చింది కామాక్షమ్మ "ఏరా బాగున్నావా?" అంటూ అక్కడే నేలమీద చతికిలబడింది-

మంచినీళ్ళు తాగాక ఏం అక్కయ్యా ఇంతహఠాత్తుగా టెలిగ్రాంలాంటి వుత్తరం వ్రాశావ్- అసలు సంగతేమిటి ప్రశ్నించాడు శేఖరం కుతూహలాన్ని అణుచుకోలేక

చిన్నగా నవ్వుతూ "ఏముందీ'న్ను చూడాలన్పించింది అంతే-సరే ముందు నీస్నానం కానీయి- తర్వాత మాటలాడుకుందాము" అనిలేచి లోపలికి వెళ్ళింది

అసలు సంగతేమిటాఅని ఆలోచిస్తూనే స్నానం, భోజనం కానిచ్చి మంచం మీద వ్రాలాడు శేఖరం- అరగంట తర్వాత కామాక్షమ్మ గదిలోకొచ్చేసరికి గాఢనిద్రలోనున్నాడు శేఖరం- నిద్రలేపటం ఇష్టంలేక తిరిగి వెళ్ళిపోయింది

మర్నాడు ప్రొద్దున్న కామాక్షమ్మతో అసలు విషయం తెలీకపోయినా, సీతతో, తనను పిలిపించిన కారణం తెలిసిందతనికి

అతనికి, సీతకు వివాహం త్వరలో ఏర్పాటుచేయనున్నారని, అందుకు అతని ఆమోదముద్ర కావాలి

స్నానంచేసిగదిలోకొచ్చేసరికి కాఫీకప్పుతోకూర్చుంది సీత- బట్టలుకట్టుకుని కాఫీత్రాగి సిగరెట్టువెలిగించుకున్నాడు అతను సిగరెట్టు వెలిగించుకోవటంతో గదితలుపులు దగ్గరిగా వేసింది సీత

తర్వాత మెల్లిగా ప్రక్కనేవున్న ఆ మంచంమీదున్న వీక్లీనందుకుంటూ నీతో ఒక ముఖ్యవిషయం మాటలాడాలి మామయ్యా అంది-

ఏమిటోచెప్పు మరి అన్నాడు సిగరెట్ పొగ వదులుతూ శేఖరం

మన వివాహంజరగటం నాకిష్టం లేదు అంది నిర్మొగమాటంగా, ఎలాం

[తరువాయి 15వ పుటలో]

# అతీతులు

( 5వ పుటనుండి )

ఉపోద్ఘాతం లేకుండా, అడిగివేశాడు శేఖరం.

"చిన్నప్పట్నుంచి అనుకుంటున్నదేగా... అదిసరే నాకెందుకిష్టంలేదు" అడిగాడు శేఖరం ఆశ్చర్యపడి

సీత ఏమీమాట్లాడలేదు మౌనంగా కూర్చుని, బుద్ధిగాపుస్తకం తిరగేస్తోంది కొద్దిసేపటికి మళ్ళీ శేఖరమే అడిగాడు" ఎవరైనా ప్రేమించావా? అంటూ

చురుగ్గా తలెత్తిందిసీత. ఒక్కక్షణం ఆగి, మామయ్యా! ఇంతవరకు నాలోనే నిద్రపోతున్న కొన్నివిషయాలు నీకు చెపుతున్నాను. నిన్ను మోసంచెయ్యాలని నాకులేదు. అందుకే నీతో ఇంత ధైర్యంగా మాట్లాడగల్గుతున్నాను-

నాకువయసొచ్చాక నాలోఏవేవో చిలిపికోరికలు కల్గనారంభించాయి కాని అవితీరాలంటే ఎన్నోఅడ్డంకులు వున్నాయి. అవన్నీ ఎలాదాటాలి? నేనూ మనిషిని నీలో చీమూ, నెత్తురుంటే నేనూ ఉప్పు కారం తింటున్నాను. నాలో కోరికలు కల్గుతాయి, ధైర్యంచేసి ఎలాగోఒకలాగా తీర్చుకుంటే, ప్రతిగావ్యధైనా అనర్థం జరిగితే, ఎన్నోరకాల కష్టనష్టాలకి గురిఅవుతాను.

నాకు బాగాగుర్తుంది ఆరోజు సరిగ్గా నాలుగు సం॥ క్రితం ఒక సాదుస్కూలుకి సెలవు. ఇంట్లోఏమి తోచలేదుసరికదా మనస్సులో అన్నిపాడుఆలోచనలురాసాగాయి. అసలు అలాంటి ఆలోచనలు ఎందుకు కలిగాయంటే ఆరోజు ఏదోనవల చదివాను అందులోబాగా "సెక్స్" వుంది. దాంతోతలతిరిగి ఆలోచనలన్నీ అచేదోపగుండా పయనించాయి. ఇంట్లోనుంటే ఇవేఆలోచనలువస్తాయని లేచి కరణంగారింటికెళ్ళాను వాళ్ళమ్మాయి నాకన్నా రెండేళ్ళు పెద్దదయినా ఆమెతో నాకుస్నేహం వుంది.

ఎవ్వైనాకబుర్లు చెప్పుకోవచ్చునని వాళ్ళింటికెళ్ళాను. ఇంటిముందు ఎవరూ కన్పించలేదు కరణంగారు ఆసమయానికి పొలంవైపువెళతారు. ఆయన భార్యామణి ఇంగుపొరుగిళ్ళకు వెళుతుంది ఆసంగతి నాకుబాగా తెలుసు- అందుకేరాణి ఏం చేస్తుందో అనినిశ్శబ్దంగా తాని తెరతొలగించిచూసిన నేను మరుక్షణంలో తలత్రిప్పుకుని రెండడుగులు వెనక్కివేశాను అప్రయత్నంగా రాణిభర్త ఎప్పుడొచ్చాడోగాని వాళ్ళిద్దరూ ఈలోకంలోలేరు ఆదృశ్యంచూసింది ఒకేక్షణమైనా, నామెదడులో అది ఫోటోలానిలిచిపోయింది. నెమ్మదిగా వెనక్కితిరిగి ఇంటికొచ్చాను-

ముందేఆరోజు మనస్సుబాగాలేదు అందులో ఇదొకటి- ఇంకచూడు నా బాధ నామెదడులో ఏవో, ఏవేవో ఆలోచనలు-

ఆకలేస్తేఅన్నంతింటాము నిద్రవస్తే పడుకుంటాం మనస్సులోని కోరికలను తీర్చుకుంటాం అలాగేఈకోరికను తీర్చుకుంటే? అన్పించింది. కానిపెళ్ళి కాని కన్నెపిల్లకుఅలాంటికోరిక తీరాలంటే మాటలా? ఒకవేళ ఎంతోధైర్యంగా అడుగుముందుకేసినా, జీవితంలోమళ్ళీ తలెత్తుకోలేదు. ఎదిగిన ఏ ఆడపిల్ల తన తల్లిదండ్రులను తనకు ఇలాంటికోరికలు కలుగుతున్నాయి, కాబట్టిత్వరగాపెళ్ళి చేయమని అడగదు- అట్లాగని మనస్సులో కోరికలు పుట్టకుండా వుండవు- నన్నుకట్టుకునేనాడవునీవు' అంతకముందుసిన్ను అమ్మపెళ్ళివిషయం అడిగితే "నాలత్యం నెరవేరేవరకు ఆవిషయం ఆలోచించదల్చుకోలేక్కయ్య" అంటూ నిర్మొహమాటంగా అంటుండుగా నేనెన్నోసార్లువిన్నాను- ఇక నాకు ఈ అడ్డదారులు నచ్చవు అనినాకు బాగా తెలుసు తుణక్షణానికి కరణంగారింట్లో కాటిగదిలోని దృశ్యం నా కళ్ళకు కన బడతుంది- మెదడులోఅదేతిరుగుతుంది ఇక ఇంట్లో ఉండలేక లేచితోటవైపు బయల్దేరాను-

తోటవైపువెళ్ళేదారిలోనే కరణంగారిల్లు సరిగ్గాఅక్కడికి వచ్చేసరికి అప్రయత్నంగా అనుకోకుండా తలెత్తిచూసాను గుమ్మంలోనిల్చుంది రాణి నన్ను చూడగానే పలకరింపుగానవ్వింది తను మామూలుగానే నవ్విందేమో- కాని నాకుమాత్రం ఆనవ్వులో ఎన్నెన్నో భావాలు కన్పించాయి- తలవంచుకొని త్వరత్వరగా అడుగులుముందుకేసాను

తోటలో పాలేరునరసింహులు వుంటాడనుకున్నాను వాడైతే ఏవోకబుర్లు చెపుతాడు ప్రొద్దుఇట్టేగడిచిపోతుందనుకున్నాను- కానివాడికొడుకుపాపయ్య వున్నాడు నన్నుచూస్తూనే "చిన్నమ్మగారా! ఈవేళప్పుడొచ్చారేం" అంటూ పలకరిస్తూ చేతిలోని బీడిని దూరంగా పారవేసాడు-

నేనుచిన్నగానవ్వుతూ కాలువగట్టుమీదచినడుస్తున్నాను నావెనకాలేవాడు బయల్దేరాడు చేతికర్ర వూపుతూ

నాలుగడుగులు వేసాక, కాలువ దాటుదామని ఒకకాలు అటువేపుంచాను- బురదగా వుందేమో కాలు జారింది చతికిలబడ్డాను నీళ్ళలో చేతిలోనికర్రను గిరవాటేసి "అమ్మగారు అంటూ గబుక్కున ముందుకొచ్చి నా భుజాలు పట్టుకొనిలేపాడు పాపయ్య

అప్పటికే ఒళ్ళంతా మట్టుగావుంది- అందులో అంతవరకు పరాయి మగవాళ్ళ స్పర్శనెరగని నేనుఎందుకో వాడి

[తరువాయి 22వ పుటలో]

# ఆశ్రితులు

( 15వ పుటనుండి )

కళ్ళలోకి సూటిగా చూసాను- అరసానుభూతిలో మళ్ళీ నీళ్ళలో పడబోతానేమోనని నాచేతుల్తో వాడిరెండు భుజాలు గట్టిగాపట్టుకున్నాను- ఆసంఘటన వాడిని ఎంకరేజ్ చేసినట్లయింది- వాడునన్ను గట్టిగా వాటేసుకున్నాడు- ఆసమయంలో వాడికి నేను అడ్డుచెప్పలేకపోయాను వాడు మెల్లిగా నన్నుగడ్డివామిచాటుకి తీసుకెళ్ళాడు-- వాడే చేసాడో కాని, నేనుమాత్రం జన్మజన్మలకి మర్చిపోలేను వాడందించిన ఆనందాన్ని-

మా సంబంధం నలుగురికి తెలియకూడదని తరువాత చాలాజాగ్రత్తలు తీసుకున్నాను

అప్పట్నుంచి వాడునన్ను, నేను వాణ్ణినమ్ముకుని వున్నాం మామయ్యకిసంగతి నేనుచెప్పిఉండకపోతే మన పెళ్ళి జరిగిపోతుండేది కాని నిన్ను నేను మోసం చెయ్యలేను ఎందుకంటే ఒకప్పుడు నేను నిన్నుఎంతగానో ప్రేమించాను ఆరాధించాను ఇప్పుడు అప్పుడు నిన్ను ఎంతగానో అభిమానించాను అభిమానిస్తున్నాను- అభిమానించే వారిని మోసంచేయలేరు. అందుకేనేమో నేనూ నిన్ను మోసం చేయలేకపోయాను ఏనాడైనా నేను మొదటిసారిగా పాపయ్యకి లొంగిపోయానో ఆనాడే నిన్ను నాహృదయంలో నుండి తొలగించాలనుకున్నాను. వామునప్పుతో నుండి వెళ్ళగొట్టాను ఆనాటినుండి నిన్ను నా భర్తగా ఊహించలేకపోయాను- అంది కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతుండగా ఒక్కక్షణం కళ్ళురెండూ గట్టిగా మూసుకొని పెదవులు బిగబట్టి దుఃఖాన్ని నిగ్రహించుకుంది తలదించుకొని ఇదంతా చూసిన రాజశేఖరం ఆశ్చర్యపడ్డాడు సీత ధోరణికి ఆమెవింత మనస్తత్వానికి విస్తుబోయాడు అతను

( సశేషం )



వర్ధమాన సినీమానటి లీలారాణి క్రిందటినెల 28వ తేదిన మదరాసులో స్వగృహములో కత్తిపోటుకుగురయి తీవ్రంగాగాయపడి రాయపేట ఆస్పత్రిలో మరణించింది. ఆమెవయసు 20సంవత్సరాలు ఆమెఇప్పటికి 15చిత్రాలలోనటించింది.

## NOTICE

### IN THE COURT OF THE CHIEF JUDGE, CITY CIVIL COURT HYDERABAD

O. P. No 308 of 73

A Chudammal -Petitioner

To,

All Whom It May oncern

Notice is hereby given that on the 27th day of August 1973, an application was made to the above court, by A Chudammal widow of late Dr V. Venkat Rao, aged 80 years, profession house- wife, residing at 278 (A), Nallagutta (Ramgopalpet) Secunderabad, for the grant to her of a certificate under part x of the Indian Succession Act, 1925, with respect to certain debts and securities of late V Vasanta Rao (also known as Vasantha Venkat Rao), son of late Dr. V Venkat Rao retired Superintending Engineer, Military Engneering Service, residing at 278 (A), Nallagutta (Ramgopalpet), Secunderabad, who dide on the 14th day of July 1972.

The 10th day of October 1973 has been appointed for the hearing therefore when you are at liberty to appear and oppose the same.

Dated the 14th day of September 1973.

By Order

P. K. V. Sunder Raj
Advocate for Petitioner